## చిత్రమాలిక:

# సంసారులకు మాత్రమే

సాయంకాలం అయిదుగంటల వేళ — హనుమంతరావుగారు అదివరకు కొన్ని సంవత్సరాలుగా అలవాటయిన ప్రకారం షికారుకి, బయలుదేర బోతున్నారు.

ఆయన హర్మ్యంలోకి వచ్చి వంటింట్లో ఉన్న భార్యకి వినబడేట్లుగా గట్టిగా, "నేను వీధిలోకి వెళ్తున్నాను, గడియ పెట్టుకో" అని తలుపు దగ్గరగా వేసి, మెట్లు దిగబోతూ ఉండగా ఇద్దరు యువకులు తమ యింటికే వస్తున్నారు.

ఇద్దరూ ఒకేమారు "నమస్కారమండీ" అన్నారు.

హనుమంతరావుగారు ప్రతి నమస్కారం చేసి, ఏమిటి సంగతి అన్నట్టు ముఖం పెట్టేరు. వెంటనే వాళ్లుగాని, చెప్పిఉండక పోతే తామే స్వయంగా అడిగిఉందురు. ఆయనకి తన అలవాట్లకి ఏమాత్రం అంతరాయం కలిగినా చాలా చికాగ్గా ఉంటుంది. వచ్చిన ఇద్దరు యువకులలోనూ ఒకతను చాలా సన్నంగా పొడవుగా ఉన్నాడు. రెండవ అతను అంతకంటె పొడవుతక్కువ; లావు కొంచెం ఎక్కువ.

పొడావుగా ఉన్నతను "నా పేరు సూర్యనారాయణండి, మావాడిపేరు సుందర్రావండి..."

అని అతనింకా ఏమో చెప్పబోతూ ఉంటే సుందర్రావు అడ్డుతగిలి "ముందు మన పేర్లతో ఆయన కేమిటి సంబంధం? మనం వచ్చిన పనేదో ఆయనకి చెప్తే..."

ఇంకా అతని మాట పూర్తికాకుండానే, హనుమంతరావుగారు, "అదేదో మీరూ చెప్పనక్కరలేకుండానే నాకు తెలిసి పోయింది. అద్దెకి ఇల్లు కావాలంటారు. అంతేనా?"

సుందర్రావు అతనికి సూటిగా జవాబు చెప్పకుండా, "ఒరే చూశావా ఆయన ఆలోచన? ఇటువంటి వాళ్ళను చూసే మనవాళ్ళు అదిలిస్తే పేగులు లెక్కపెట్టేస్తారంటారు." అని హనుమంతరావుగారి వంక తిరిగి, "అవునండీ, అద్దెకు ఇల్లు కావాలనే వచ్చాము."

హనుమంతరావుగారు; "సరే, వచ్చారు. బాగానే ఉంది. కాని, పాపం, అనవసరంగా శ్రమపడ్డారు; బోర్డు సరిగా చూసి ఉండవలసింది" అని ఇక మరి మాట్లాడవలసిన అవసరం లేదన్నట్టుగా మెట్లు దిగసాగారు.

సుందర్రావు ఊరుకోలేదు; "బోర్డు సరిగా చూసే మీతో మాట్లాడాలని వచ్చాము — "ఈ ఇంటిలో ఒక భాగము అద్దెకు ఇవ్వబడును" అని పెద్దక్షరాలతోనూ, అంతకంటె కొంచెం చిన్నక్షరాలతో "సంసారులకు మాత్రమే" అని రాసిన సంగతి చూసే యిలా మీ దగ్గరకి పరుగెత్తుకొని వచ్చాము-ఏమిరా సూర్యం?"

"అంతే, అంతే!"

## పంతుల శ్రీరామశాస్త్రి

"అంటే, మావాడు బోర్డును చూసి ఆ సంగతిని నాతో ఆఫీసులో చెప్పాడు. అప్పటినుండి ఎంతవేగం అయిదుగంటలవుతుందా, ఎంతవేగం మిమ్మల్ని వచ్చి కల్సుకుంటానా అనే ఆతృత — ఏమంటే యీ ఊరొచ్చి అప్పుడే రెండు నెల్లయింది. హోటలు మెతుకులు తినలేక చస్తున్నాను. కుటుంబాన్ని తెచ్చుకుందాం అంటే ఎక్కడా తగినఇల్లు దొరక్కుండా వుంది. ఇల్లువచ్చినా, ఇరుగు పొరుగులూ, అసలు ఇంటివాళ్ళూ అంత గౌరవనీయులుగా కనబడకపోడమో, లేకపోతే మేము చదువుకొనే విద్యార్థులనో, ఒంటరిగావుండి యింట్లో వంటా పెంటా చెయ్యనివాళ్లనో ఇవ్వమనే వాళ్లు ఇంటివాళ్లు కావడమో జరుగుతూ వచ్చింది ఈ రెండు నెలల్లోనూ. ఇటువంటి మంచి పరిసరాల్లో ఇంత చక్కటి దిట్టమైన ఇంట్లో ఒకభాగము అద్దెకు దొరకడం నిజముగా అదృష్టమే-అయినా నేను కేవలం అద్దెయిళ్ళకోసమే తిరుగుతూ మీరు పెట్టిన బోర్డు చూడకపోవడం ఎలా సంభవించిందో విచిత్రంగానే ఉంది. ఏమిరా సూర్యం!"

"అంతేర్రా బ్రదర్ అంతే"

"ఒరేయి, నీకిదొక దురలవాటయిపోయింది. చిన్నతనంనుండి ఎంత స్నేహముగా ఉంటేమాత్రం, నీకు కావాలంటే "బావా", ఇంకా సరదాగా ఉంటే నిరారంగా నిరూపించినా సరే, "బ్రదరిన్లా" అను అంతేకాని బ్రదర్ అంటేమాత్రం ఒప్పుకోను.

"ఇకముందునుండీ అలాగే అంటానండీ బావగారూ!"

"సరేకాని, మన కబుర్లతో పంతులు గారికి ఆలస్యం చేస్తున్నాము. ఆయన ఎక్కడికో అవసరంగా పనిమీద బయలుదేరి నట్టున్నారు. నమస్కారం సార్, మీకు రేపుదయం వీలుంటుందంటే వస్తాము. ఇల్లు చూసేక అద్దెసంగతి మాట్లాడుకుందాము. శలవు."

హనుమంతరావు గారికి సుందర్రావు ధోరణి నచ్చింది. "ఎందుకూ రేపుదయం దాకా? ఇప్పుడే చూద్దురుగాని. నేను అంతా క్రమబద్ధంగా వేళపట్టున జరగాలనే మనిషిని. రోజూ ఈ వేళకి నాకు అలాగే ఓ రెండుమూడు మైళ్లు తిరిగి రావడం అలవాటు. అంతే."

సుందర్రావూ, సూర్యనారాయణా ఆయన షికారుకి కొంచెం ఆలస్యం జరగడానికి తమ విచారాన్ని వ్యక్తపరిచేరు—హనుమంతరావుగారు ఒక్కనాటికి ఫర్వాలేదంటూ ముందు నడిచి, ఇంట్లోకి వెళ్లి, "అమ్మాయి, సుభద్రా! ఇలారా అమ్మా" అని, కేక వేశారు. ఆఅమ్మాయి మెట్లుదిగివస్తూ ఉంటే,

"ఏంలేదమ్మా! వీరెవరో మన ఇల్లు చూడ్డానికి వచ్చారు. అందువల్ల నిన్ను కింద కూర్చొని చదువుకోమని చెప్దామని పిల్చేను" అన్నారు.

ఆ అమ్మాయి "అయితే నా పుస్తకాలు


15 జ్యూయల్సు
చేతిగయారం రు. 5



స్విస్ తయారీ. 15 జ్యూయల్సు అసలు చేతిగడియారం. 16 ఏళ్ల గ్యారంటీ. ధర రు. 5. పోస్టేజీ రు. 1/8 - అదనం.

JAI HIND WATCH Co.
P. B. 97 (A. P. W) AMRITSAR.

# సంసారులకు మాత్రమే

**తెచ్చేసుకుంటూ నుండండి" అంటూ, మెట్ల మీదనే వెనక్కి తిరిగి వెళ్ళి ఒక్క నిమిషంలో మూడు పెద్దపుస్తకాలు పట్టుకొని దిగివచ్చి, పక్కగదిలోనికి వెళ్ళిపోయి తలుపు చేరవేసుకొంది.**

ఇల్లంతా చూపిస్తూ హనుమంతరావుగారు అన్ని సంగతులూ విశదంగా బోధపరచేరు—తమకు న్యాయంగా ఇల్లు అద్దెకు ఇచ్చుకోవలసిన అవసరం ఏమీ లేదనీ, అయితే దురదృష్టవశాత్తూ తమ ఏకైకకుమారుడికి ఇంకొక ఊళ్ళో ఉద్యోగం కావడంతో అక్కడ తప్పనిసరిగా కొంత అద్దె చెల్లించవలసివస్తూంది దనీ, ఆ నష్టాన్ని భర్తీ చెయ్యడమే ఇక్కడ ఈ భాగం అద్దెకివ్వడంలోగల ఉద్దేశమనీ, అద్దెలో గడువులూ బకాయిలూ ఇటువంటి పద్ధతులేమీ పనికిరావనీ, అంత్యనిష్ఠూరం కంటే ఆదినిష్ఠూరమే మంచిదనీ, ప్రతినెలా జీతం అందుకోగానే వెంటనే చెల్లించవలసి ఉంటుందనీ—ఇక అద్దెకి ఉండేవాళ్ళుకూడా సంసారులనగానే పదిమంది పెద్ద గొడవగా ఉండడానికి వీల్లేదనీ, భార్యాభర్తలూ, మహా అయితే ఒక రిద్దరు పిల్లలు—అంతే—మునలాళ్ళు, గొడవ — ఇటువంటివేమీ పనికిరాదనీ—చివరికి, ఎక్కడ పడుకోవాలో, ఎక్కడ భోంచెయ్యాలో, ఎప్పుడు మాట్లాడాలో, ఎప్పుడు మాట్లాడకూడదో — పాటలూ, పద్యాలు, గ్రామఫోను, రేడియో మొదలయినవన్నీ తమ పిల్ల సుభద్ర బి. ఏ. చదువుకి ఎలా అంతరాయంగా ఉంటాయో ఆయా వివరాలన్నీ స్పష్టంగా బోధపరచారు.

సుందర్రావు ఆయన ఆడిన ప్రతిమాటకీ సహా చేశాడు; అతనికి వంతపాట పాడసాగాడు సూర్యనారాయణ. హనుమంతరావుగారు చిట్టచివరిమాటగా అద్దె పాతిక రూపాయి లియ్యవలసి ఉంటుందనీ, న్యాయంగా తాను తల్చుకొంటే మరొక అయిదురూపాయిలు వచ్చే సావకాశం లేకపోలేదనీ, అయినా అక్కడ తను కుర్రవాడు ఇస్తున్న అద్దెనే ఇక్కడ తాము తీసుకోదలచుకొన్నామని స్పష్టంచేశారు.

సుందర్రావుకి ఈ అంశంలోనూ అభ్యంతరం లేకపోయింది.

సూర్యనారాయణతో, "ఏమిరా, మీ చెల్లెలుకి ఈ ఇల్లు నచ్చుతుందంటావా? నచ్చకపోవడమేమిటిలే, ఈ పూరు మొత్తంమీద ఇంతకంటే వసతి అయిన ఇల్లు లేదని నేను ఢంకా బజాయించి చెప్పగలను-అయితే, నాకిప్పుడనిపిస్తున్న దేమిటంటే, అసలు ఇంటి వసుపాయాలమాట అటుంచి, ఇకముందు నేను ఉద్యోగరీత్యా తిరుమ కేంపులు వెళ్ళవలసి ఉంటుంది. మీ చెల్లెలు ఒక్కత్తె ఉండడానికి ఏమీ భయపడక్కరలేదు; ఇంతటి మంచితోడు మరెక్కడ దొరుకుతుంది—భగవంతుడు నాకు లేకుండా చేసిన పెద్ద దిక్కును ఈవిధంగా చూపించాడనుకుంటాను" అన్నాడు—!

మొత్తానికి వ్యవహారం స్థిరపడింది—

హనుమంతరావుగారు పంచాంగంచూసి నిర్ణయించిన ముహూర్తం ప్రకారం మర్నాడు ఆఫీసుకి కూడా శెలవుపెట్టి, మధ్యాహ్నం మూడుగంటలకి గృహప్రవేశం జరిపించుకొన్నాడు. సుందర్రావు తానొక్కడే ఉంటూ ఉంటాడనీ, బావమరిది సూర్యనారాయణ హాస్టలులో ఉంటాడనీ అదీ ఇంక కొద్దిరోజుల్లో పరీక్షలు కాగానే వెళ్ళిపోతాడనీ చెప్పాడు.

రోజూ సాయంకాలం ఏడున్నర ప్రాంతంలో సుందర్రావు భోంచేసి వచ్చే వేళకు హనుమంతరావుగారు భోంచేసి, విశ్రాంతిగా పెద్దపడక కుర్చీలో పడుక్కొని పేపరు చదువుతూ ఉండేవారు.



"మీరు పెళ్లి చేసుకోబో

సుందర్రావు వచ్చినవాడు తిన్నగా మెట్లెక్కి వెళ్ళిపోక హనుమంతరావుగారితో బాతాఖానీ వేసేవాడు.

రాజకీయాలూ, నేటికాలపు యువతీ యువకుల చెడునడతలకి కారణమయిన సినీమాల దుష్ప్రభావమూ, నేటి కాలపు రచనలలో ఏమీ సారంలేకపోవడం, నేటి జనసామాన్యంలోని సర్వలోపాలను అతి ఆప్యాయంగా చర్చించుకొనేవారు తొమ్మిదిగంటలవరకూను. తనతో అన్ని విషయాలలోనూ ఏకీభవించిన ఈ కుర్రవాడిలో ఒకే ఒక లోటు ఆయనకి కనపడింది. అదీ అతను మానెయ్యడానికే చాలా ప్రయత్నిస్తున్నాడు; అందుచేత ఆయన సుందర్రావు సిగరెట్టు కాల్చుకోడానికి అనుమతి నిచ్చారు. అలాగే, కేవలం సుందర్రావుకి తోడుగా ఉండడం నిమిత్తం సినీమాకి ఒకనాడు వెళ్ళేరు - అసలు అప్పుడప్పుడు చూస్తూ ఉండకపోతే వాటిలోని లోటుపాట్లను తెలుసుకోవడ మెలా? సినీమా చూసినంతసేపూ బాగానే ఉన్నా, తరవాత ఇద్దరూ ఒకటే విమర్శన.



నాకెందుకు కోపం!" అన్నది సుభద్ర.

క్రమంగా హనుమంతరావుగారికి సుంద్రరావంటే ఎంతో అభిమానం పుట్టుకొచ్చింది. అతని ఈ వినయం, పెద్దలయెడల గౌరవం, నేటి కాలపు చిల్లరఅభిప్రాయాలు కాక మంచి మంచి అభిప్రాయాలు (అంటే తన అభిప్రాయాల వంటివి) కలిగి ఉండడమూ ఇదంతా ఎంతో ఇష్టపడేది.

ఉదయమే ప్రత్యేకించి కాఫీహోటలుకి వెళ్లడం ఎందుకని కాఫీ తమ యింట్లోనే ఏర్పాటు చేశారు. సాయంకాలం అతను ఆఫీసునుంచి వచ్చేవేళ, తాను షికారుకి బయలుదేరే వేళ — తను కాఫీ తాగి బైటకు వెళ్తారు. అతను ఆఫీసులో పనిచేసి అలిసిపోయి ఉంటాడు కనక కాస్త కాఫీ తాగి, విశ్రాంతి తీసుకుంటాడు. శెలవు రోజులలో ఫలహారం కూడా తమ యింట్లోనే — స్నానానికి వేణ్ణీళ్ళ దగ్గర్నుంచి, చాకలికి బట్టలు వెయ్యడంవరకూ అతనికి సంబంధించిన అన్ని వ్యవహారాలూ సక్రమంగా జరిపించేవారు హనుమంతరావుగారు.

సుంద్రరావు చాలా కృతజ్ఞతగా ఉండేవాడు. కష్టం సుఖం ఆయనతో చెప్పుకుంటూండేవాడు.

వాళ్లత్తగారు జబ్బుమనిషి — నాలుగు రోజులు లేచి తిరిగితే వారం రోజులు పడుకోవలసి వస్తుంది — తన వదినగారు పురిటికి వచ్చింది. ఇంట్లో అంతపనీ తనభార్యే చేసుకోవాలి. ఆ పురుడేదో అయేవరకూ రావడం పడదు. అంతవరకూ తనకు హోటేలు మెతుకులు తప్పవు. అయినా యిటువంటి యింటిలో అన్ని సదుపాయాలూ కలిగిఉండబట్టి ఇంకా కొంత నయం.

క్రమంగా కొన్నాళ్ళకి వదినగారికి పురుడు వచ్చింది. ఆడపిల్ల పుట్టింది. ఆ వచ్చిన శుభలేఖ సుంద్రరావు మొదటినాడు ఆఫీసులో మరిచిపోయాడు. "జాతకం వేసి చూద్దాము; తప్పకుండా రేపు తీసుకొనిరా" అని హనుమంతరావుగారన్నారు. మర్నాడది ఎంత వెతికినా కనబడలేదు — బహుశః తాను మరెక్కడో మరిచిపోయి ఉంటాడు. అందుకోసమని మళ్ళీ సరైన టైము తెలియజేస్తూ రాయవలసిందని ఉత్తరం రాశాడు మామగారికి.


అక్కడ పురుటి అవసరం తీరిపోయింది. ఇక పంపిస్తారనుకొంటే తనకే జ్వరం వస్తోందిట. అక్కడనుంచి వచ్చిన ఒకాయన కనిపించి చెప్పాడు - పోనీ వెళ్లి చూద్దామంటే దగ్గరకాదు, పన్నెండు రూపాయలు పైగా అవుతుంది ఒకవంకకే రైలు టిక్కెట్టు.

తీరా అతనిభార్య జ్వరంతగ్గి బయలుదేరుతుందనే వేళకి అత్తగారికి విషమించింది. మొదట్లో ఇక సరే మరి ఆశ లేదనుకున్నారటగాని, ఎలాగో భగవంతుడి దయవల్ల ప్రాణభయం లేకపోవచ్చును, గాని, ఒక నెల్లాళ్ళపాటు విశ్రాంతి తీసుకోవలసి ఉంటుందట. అటువంటి పరిస్థితిలో, అమానుషంగా అల్లుడి అధికారం చూపించి, పంపించమని ఎలా రాయడం? అంతకంటె అయితే అయిందని మరి కొన్నాళ్ళు హోటలు భోజనం బాధపడడమే కర్తవ్యం.

సుంద్రరావు తన కష్టసుఖాలు ఓపికగా చెప్పకొని సలహా అడిగినట్టుగానే హనుమంతరావుగారు తనకి ఉండే సమస్యలని అతనూ తన యీడువాడయినట్టుగానే చర్చిస్తూ ఉండేవారు. ఏమిటో తరుచు వినిపించేది ఆయన కొడుకు ఖర్చుదారు. తను రెండువందలు జీతం తెచ్చుకుంటూ కూడా ఇంకా చాలడంలేదని వందా యాభై పంపమంటూ ఉంటాడు. ఇటువంటి ఆదాయ వ్యయాల సమన్వయం తెలియనివాళ్ళు ముందు ముందుకి ఎలా బాగుపడతారు? భవిష్యత్తుకి ఏమిటి నిలవ చేస్తారు... సుంద్రరావు ఆయన కుమారుడిని సమర్థించినట్లుగా ఆరంభించి, క్రమంగా ఆయన వాదబలం వల్ల ఆయనతో అంగీకరించేవాడు.

ఇంతకంటే ముఖ్యమయినది ఆయన కుమార్తె వివాహ సమస్య - కట్నానికి బాధ లేదు - ఎంతయినా ఇస్తాను - కాని పుచ్చుకొందికి తగినవాళ్ళేరీ! మనవాళ్ళలో ఐ. ఎ. యస్. మొదలైన హోదాల్లో ఉన్నవాళ్ళెంతమంది కనక? తాను తక్కువ జీతంతో ఆరంభించినా వందలు కళ్ళజూసేడు; తన కొడుకూ వందలు తెచ్చుకుంటున్నాడు - కాని, ఏముంది, నెలకి అంకం ఒకటే తరవాత మూడు సున్నలయినా జీతం సంపాదించేవాడు కాకపోతే తనకి అల్లుడెవ

రు. 5 లకు రేడియో



ఈ రేడియోకు విద్యుచ్ఛక్తి, బాటరీ, లేకుండా పని చేస్తుంది. స్టాకు పరిమితం నేడే వ్రాయండి. రు. 5. పోస్టేజీ అదనం.

AMERICAN TRADING AGENCY
(Radio House) P. B. 75 (A P. W)
AMRITSAR.



## పడవలాగే పల్లెలు

(కత్తిరింపుల చిత్రం: పెల్లటూరి పూర్ణానందశర్మ.)

# ★ సంసారులకు మాత్రమే ★

దానికి ఎలా పనికివస్తాడు. కొంచెం ఆలస్యం అయితే అవుతుంది - ఈలోగా అమ్మాయి ఎమ్. ఏ. కూడా పాసవుతుంది. అంతే తప్ప, ఏ గుమాస్తా పుత్రాడికో, ఉపాధ్యాయ పుంగవుడికో కట్టబెట్టి కడగండ్ల పాలకమనటం ఎట్లా ?...


స్థాపితము : 1920 సం॥రం.
సమస్త చర్మవ్యాధులకు,
తెలుపు మచ్చలు వగైరా
లకు చికిత్సా నిపుణులు.
కేట్లాగు, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజష్టర్డు)
గోపాలపురం. తూర్పు గోదావరి జిల్లా
(వయా) తణుకు.


సుందర్రావు తన సూత్రప్రకారం ఆయన అభిప్రాయాలతో ఏకీభవించేవాడు - ఈ ఇద్దరి చర్చల మూలంగా ఆయన అతి ముఖ్యం అనుకొనే అమ్మాయి చదువు మాత్రం సాగేదికాదు-ఆమె గదిలో పుస్తకం ముందుపెట్టుకొని కూర్చొనేది, కాని, కాగితాలు తిరిగేవికావు - ఒక్కొక్కప్పుడు ఆమెకు సుందర్రావుని భస్మం చేసేద్దామన్నంత కోపం వచ్చేది అతని ధోరణికి. తన తండ్రివంటి వయోవృద్ధుడు ఆ మాటలంటే బాగుందిగాని, ఇతను, కుర్రవాడయి ఉండికూడా అన్ని నవీనమయిన వాటినీ హేళన చెయ్యడమా, అని ఆమె కోపం.

హనుమంతరావుగారు తమ మమాతుడికి అస్వస్థతగావున్నట్టు ఉత్తరం రావడంతో చూసిరావడానికి వెళ్ళేరు.

సుందర్రావు ఆఫీసుకి శెలవు పెట్టేడు అస్వస్థత కారణంగానే. అతని పెట్టె తెరచివుంది. పక్కనే నేలమీద హోల్డాలు విప్పి వుంది. సమీపంలో మాసినబట్టలు, పుస్తకాల్లు, ఇతర సామగ్రి కుప్పగాపడివున్నాయి. అతను పరధ్యానంగా శూన్యంలోకి చూస్తూ సిగరెట్లు తగలేస్తున్నాడు.

సాయంకాలం అయిదుగంటల వేళ —

సుభద్ర అప్పుడే కాలేజినుండి వచ్చింది.

సుందరం ఆఫీసుబంట్రోతు చేతిలో ఒక కార్డు పట్టుకొని "అమ్మా! సుందరం బాబుగారి ఉత్తరం-ఆరు మేడమీదున్నారు-కాబోలు" అన్నాడు.

సుభద్ర: "సరేలే, నే నిచ్చేస్తాను" అని తీసుకొంది. మరొక అయిదు నిమిషాల తరవాత, ఆమె మేడమీదికి వెళ్లి, "ఇదుగో

"సుందర్రావుగారూ! మీ అత్తవారింటినుండి ఉత్తరం" అని అతనిదగ్గరగా పడేలా విసిరింది.

అతను చాలా గాభరాగా "నా అత్తవారింటినుండా?" అంటూ ఉత్తరం తీసి చూసేడు. చూడ్డంతోనే చదవకుండానే అతనికి అర్థమయిపోయింది. అది తన తండ్రి రాసిన ఉత్తరం.

ఆమె ఇంకా అలాగే నిలబడివుంది.

అతనికి ఏమనాలో తోచలేదు. ఇంకా ఆలస్యంచేసే ఆమె దిగిపోతుందేమోనని ఎలాగో సర్దుకుని, "క్షమించాలి. ఎక్కువ లేదు రెండునిమిషాలు మీతో మాట్లాడాలి" అన్నాడు.

ఆమె: "రెండు నిమిషాలలోనూ ఒక నిమిషం మీరు మాటలు వెతుక్కోవడానికే అయిపోయేలాగుంది. మా నాన్నతో అయితే మీకు మాటలు అమృత ప్రవాహంలా వచ్చేస్తాయి. ఏమిటీ మాట్లాడవలసింది?"

ఈమారతనికి ధైర్యం కలిగింది.

"చూస్తున్నారు కదూ యీ సరంజామంతా!"

"ఊఁ. ఒక ఒకోకనిమిషమే ఉందను కొంటాను"


"క్షమించండి! మీరలా తొందరపడితే కాదు. అలాగని మిమ్మల్ని ఎక్కువసేపు నిలబెట్టను కూడా. చూసేరా నా గాభరాలో మీరు నిలబడివుంటే కూర్చోమన లేదు. అథమం నేనైనా లేచినిలబడలేదు."

"మీరాడదలచిన మాటలు పూర్తయిపోయా యనుకొంటాను. అయినా ఇంకా అరనిమిషం టైమువుంది. అందాకా ఇలా ఈ పుస్తకాలు, అద్దం దువ్వెనా కిందపడేసి ఈ కుర్చీలో కూర్చుంటాను. ఊఁ సరే, మరేం చెప్పడానికి లేదు కాబోలు?"

"నేను ఎంత ప్రయత్నించినా నాకు 'క్షమించండి' అన్న మాటతప్ప ఇంకొకటి రావటంలేదు. సరే, మరి కాలహరణం ఏల? మీరు యితరుల ఉత్తరాలను చదివేరని నింద ఆరోపణ చెయ్యాలని కాదుగాని, మీకు దీనిమూలంగా నాపరిస్థితి అంతా తెలిసిపోయి ఉంటుంది."

"మీరు నిందవేసినా వెయ్యకపోయినా ఈమీ ఉత్తరం చదివిన నేరాన్ని నేను చెయ్యకపోలేదు—గాని, దీని అవసరం లేకుండానే నాకు మీ సంగతి అంతా తెలుసును—సరా? ఇక మీరు చెప్పవలసింది మరేమయినా ఉందా?"

భగవంతుడు మీకు దివ్యదృష్టి ఇచ్చి ఉంటాడు. సరే, ఏమయినా ఇప్పుడు ఇక్కడే-చూస్తున్నారు కదూ, ఈ సరంజామంతా. ఈవాళ మీ నాన్నగారు లేరు— ఈ వచ్చే పదవ తారీఖువరకు అద్దె పూర్తిగా చెల్లించేశాను కదా—అంచేత ఎవ్వరికీ కన

# ★ సంసారులకు మాత్రమే ★

బడకుండా చల్లగా ఇక్కణ్ణించి తప్పుకొందామని"

"బాగానే ఉంది. మళ్ళీ మీ కుటుంబాన్ని తెచ్చుకొందికి ఇటువంటి వసతి అయిన ఇల్లు దొరుకుతుందా?"

"ఇంకా మరెందుకు నన్ను చంపుతారు? ఈవాళ ఉదయమే హోటలుకి వెళ్ళినప్పుడు మా నాన్నకి ఉత్తరం రాసి పడేశాను. మీ యిష్టం వచ్చిన పిల్లను స్థిరపరచండి; పెళ్ళిచూపులకి నేను రానక్కర్లేదని."

మీకు ఎంత కోపంగా ఉంటుందో నాకు తెలుసును.

"మీరు పెళ్ళి చేసుకోబోతే నాకెందుకు కోపం?"

"నేను మోసం చెయ్యాలనుకున్నాను- కాని, నన్ను నేనే మోసం చేసుకొంటూ వచ్చాను. మరింకా కొద్ది రోజులిక్కడ— ఉంటే, ఏదో తెచ్చిపెట్టుకొన్నట్టుగా కాక, ఆయనతో ఆడే మాటలను నా అంతట నేనే మనస్ఫూర్తిగా అనే స్థితికి వస్తానేమో అని భయం వేసింది. ఆయన పెద్దవారూ, గౌరవనీయులే అనుకోండి, అయినా నా వంటివాడు అటువంటి ధోరణిలో పడడం చాలా అసహజం, అసందర్భం"

"అయితే మరి కావాలనీ ఈ అసందర్భ స్థితిని, అసహజత్వాన్ని ఎందుకు తెచ్చుకొన్నారు?

"ఏం చెప్పమన్నారు? బుద్ధి గడ్డితిని— సరే ఇంతవరకూ వచ్చిందిగనక ఆ ఒక్క మాటా మాత్రం దాచడం ఎందుకు? మీ వల్ల పూర్తిగా తినవలసిన చీవాట్లు తినే వెళ్తాను—అప్పటికిగాని, ముందు ముందుకయినా బుద్ధిరాదు—

"మీ రసలు మాట చెప్పకుండా వ్యాఖ్యానిస్తున్నారు"

"అది చెప్పడానికి సాహసం చాలకే ఈ వ్యాఖ్యానమంతా! ప్రథమ దర్శనంలో ప్రణయ ప్రాదుర్భావము అనే సూక్తిలో నిండు విశ్వాసమున్న వాళ్ళలో ఈ దీనుడొకడు—కొన్నాళ్ళపాటు కళ్ళతో దూర దూరాల్లో అనుసరించాను—అదృష్టవశాత్తు మీ నాన్నగారికి ఇంట్లో భాగం అద్దెకియ్యాలనే సంకల్పం కలిగింది—కేవలం సామీప్యంకోసం తెగించాను. కుటుంబాన్ని సృష్టించుకొన్నాను. వాళ్ళకి ఎక్కడలేని యాతనలూ తెచ్చి పెట్టాను. నా ఉద్దేశం మొదట్లో ఒక్క వారం రోజులు చాలుననీ, కోటలో పాగా వేసినట్టు, ఇంట్లో ఇక తరవాత మరేముంది అనుకొన్నాను"

"తరవాత ఆ అభిప్రాయాన్ని మార్చుకోవలసిన అవసరం ఏంవచ్చింది?"

ఇంకా మెల్లిగా అడుగుతారూ? మీ నాన్నగారి లెక్క ఎంతసేపూ మూడు సున్నల జీతంమీదనే—అదీ అంటే ఒకటి తరవాత మూడు సున్నలజీతం—ఇక, మీ దర్శనం ఈ ఇంట్లో ప్రవేశించిన తరవాతనే మరి దుర్లభ మయింది. దర్శన భాగ్యం కలిగినా ప్రయోజనంఏముంది. మీరు పూర్తిగా మీ నాన్నగారి మాటమీద నడుచుకోవలసినవారు."

"సరే, మరి ఇంత జ్ఞానోదయం కలిగి ఎందుకిన్నాళ్ళిక్కడ ఉన్నట్టు?"

"అదే చెప్తున్నానుకదా, ఒకరిని మోసం చేద్దామని నన్ను నేనే మోసం చేసుకోసాగాను. మీరు కేవలం ఆకాశకుసుమం అని తెలిసి పోయినా, మీ నాన్నగారితో బాతాఖానీ క్రమంగా నల్లమందులా నానా బాధ పడి అలవాటు చేసుకున్నాను. నా సరదాలన్నిటినీ విడిచిపెట్టుకొని—ఇంతా జేసి, నిష్ప్రయోజనమే కాకుండా, ఎప్పుడో నాడు ఆయనకే దొరికిపోయి దగుల్బాజీ అనిపించుకోవడం ఒక్కటే మిగిలిఉంది. అందుకే, ఈవాళ ఉదయం జ్ఞానోదయం కలిగి, ఆయనకు నా యెడల ఉండే ఘనమయిన భ్రాంతిని భగ్నం చేసుకోకుండా వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను కాని, కాలం కర్మం అనుకూలించ లేదు.

కాని, ఒక్క మాట—మీకు ఇందువల్లనో మరెందువల్లనో తెలిసింది. కాని, ఇతరుల కెందుకు తెలియాలి?"

"అంటే మీతోపాటు నన్నూ నాటకం ఆడమంటారు? బాగానే ఉంది"

"అబ్బే ఇందులో నాటకానికేముంది? నేనెలాగూ వెళ్ళిపోతున్నాను. నన్ను గురించి మీరెలాగూ మోసగాడనుకొంటున్నారుకదా? మీ నాన్నగారనుకొంటే మాత్రం నాకేమిటి నష్టం? నేనాయనని మరి కలిసే దెప్పుడు? అయినా, నాగురించి ఆయన మంచి జ్ఞాపకాన్ని కలిగి ఉంటారంటే, అదోక సరదా. అసలు ఈ తెలివితక్కువ నాటకంలో కొంత భాగమయినా రక్తికట్టిందని."

"అదే, అంటే మీకు కావలసింది మా నాన్నగారి సదభిప్రాయంతప్ప మరేంలేదన్న మాట!"

"ఆఁ ఏమిటన్నారు? మీరుగాని నన్ను పరీక్షించడం లేదుకదా? కొంపతీసి, మెల్లమీద మీ నాన్నగారినీ వారినీ నిలబెట్టివుంచి నా నేరాన్ని మరింత యెక్కువచెయ్యాలని చూడడం లేదుకదా?"

"ఇంతటి భయస్థులు మీరేం సాధించదలచుకొని ఈగొడవంతా పెట్టుకున్నారు?"

"చెప్పానుకదూ. బుద్ధి గడ్డితిని. అందికే మా నాన్నకి ఉత్తరంరాసి పడేశాను. స్వయముగా నేను చెయ్యబోయే ఏ ప్రయత్నమూ ఇలాగే చెడిసికొడుతుందని తేలిపోయింది.

"అయితే ఇదివరకు కొన్ని ప్రయత్నాలు చేశారన్నమాట!"

"ఉహుఁ ఇదివరకన్నీ ఊహలలో నే- కనక సులువుగా తేలిపోయేది. క్రియారంగంలో దిగిన మొట్టమొదటి వ్యవహారమే..."

"ఏమిటి తుట్టతుది వ్యవహారంగా అవుతుందన్నమాట?"

"అంతేమరి, పెళ్ళి చేసుకున్నాక మరిక అటువంటివాటికి వీలేది?"

"ఆమాటమీద నిలబడతారా?"

"శాయశక్తులా ప్రయత్నిస్తాను-అయినా నేనేం సత్యహరిశ్చంద్రుణ్ణా-ఇంతకీమ్యాను నాకు మీ గండికత్తెర ఏమిటి?"

"గండికత్తెరో, అడకత్తెరో, అలా అని మాట ఇస్తేనే..."

"ఆఁ ఏమిటేమిటి? నా చెవులని నేను నమ్మలేకపోతున్నాను. నిజంగా మీరు, నేను పొరపాటు పడ్డానేమో, మరొక్కమారు ఆమాట..."

"నన్నుమోరులు నేను పాడలేను-ముందుమాట చెప్తున్నాను వినండి-అయినా, అబ్బ! అంతా నేనే చెప్పాలి—చీకటిపడ్డాక మీ సామానుతోపాటు ఇంకొక బట్టల పెట్టి కూడా పట్టించుకుని వెళ్ళండి. మీతోపాటు మరొకమనిషికి టిక్కెట్టు కొనండి—ప్రస్తుతానికి అమనిషిదగ్గర ఒక వంద వుంది ఈలోగా బేంకులో మీ పేరనున్న ఆరు వందలూ తెప్పించండి...ఇదుగో ఇదేకూడను. రిజిష్ట్రారు ఆఫీసులో అధికారముద్ర పడేవరకూ గజందూరంలో ఉండే మాటాడాలి. మీకేలవో డబ్బో ఏదో ఒకటి అయిపోగానే వచ్చి సంసారులుగా ఈఇంట్లో అద్దెకి ప్రవేశిద్దాము—అలా దిగ్భ్రమ చెంది చూడడంకాదు, సామాను సర్దండి వేగం, ఇప్పుడప్పుడే ఆపని వాదికాదు." ★


స్కినడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.